


హైదరాబాద్, అశోక్‌నగర్ క్రాస్ రోడ్స్

ఫోన్: 8500218036 / 040-27671427 /


తేది: 26 -09-2019

## Daily Telugu Current Affairs Quiz & Key Explanations

**1.** ఇటీవల తెలంగాణ శాసనసభ /శాసనమండలి ప్రకటించిన వివిధ కమిటీల ఆధారంగా ఈ క్రింది వాటిలో సరైన జత ఏది?

1.ప్రజాపద్దుల సంఘం (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ) ఛైర్మన్ –అక్బరుద్దీన ఓవైసీ

2. ప్రజా అంచనాల (ఎస్టిమేట్స్) కమిటీ ఛైర్మన్ –సోలిపేట రామలింగారెడ్డి

3. ప్రభుత్వ రంగ సంస్థల (అండర్ టేకింగ్స్) కమిటీ ఛైర్మన్ –ఆశన్నగారి జీవన్ రెడ్డి

4. పర్యావరణ వన్యమృగ కమిటీ ఛైర్మన్ – పోచారు శ్రీనివాసరెడ్డి

ఎ) 1 మరియు 2     బి) 1,2 మరియు 3

సి) 1 మాత్రమే     డి)పైవన్నీ సరైనవే

**సమాధానం: డి**

**వివరణ:** తెలంగాణ రాష్ట్ర శాసన సభ శాసన మండలిలో మొత్తం **21** కమిటీలు ఏర్పాటయ్యాయి. ఇందులో **12** ఉమ్మడివికాగా, **5** మండలి, **4** శాసన సభకు చెందినవి.

- ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పదవిని విపక్షానికి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. శాసనసభలో కాంగ్రెస్ విపక్ష హోదా కోల్పోవడంతో ఏడుగురు ఎమ్మెల్యేలున్న మజ్లిస్‌కు సభలో విపక్ష స్థానాలను ప్రభుత్వం కేటాయించింది. పీఏసీ ఛైర్మన్‌గా మజ్లిస్ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ ఎన్నికయ్యారు.
- ప్రజా అంచనాల కమిటీ ఛైర్మన్‌గా దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్‌గా అహ్మద్ శాసనసభ్యుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ సభ్యునిగా నన్నపనేని నరేందర్ ఎన్నికయ్యారు.

ఇతర కమిటీలు :

1. శాసన సభ నిబంధనలు, సౌకర్యాలు, పర్యావరణ-వన్యమృగ కమిటీలకు ఛైర్మన్ – సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి
2. హక్కులు, అర్జీల కమిటీలకు ఛైర్మన్ – ఉప సభాపతి పద్మారావు
3. హామీల కమిటీకి ఛైర్మన్-చెన్నమనేని రమేశ్
4. ఎస్సీ సంక్షేమ కమిటీ ఛైర్మన్-కాలె యాదయ్య
5. ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్మన్-రెడ్యానాయక్
6. బీసీ సంక్షేమ కమిటీ ఛైర్మన్ – అంజయ్య యాదవ్
7. మైనారిటీ సంక్షేమ కమిటీ ఛైర్మన్ -ఫరీదుద్దీన్
8. గ్రంథాలయ కమిటీ ఛైర్మన్-ఎస్. రాజేందర్‌రెడ్డి
9. స్త్రీ శిశు సంక్షమ కమిటీ ఛైర్ పర్సన్-అజ్మీర రేఖ

మండలి కమిటీలు :

1. శాసనమండలి ఛైర్మన్ -గుత్తా సుఖేందర్ రెడ్డి
2. హక్కులు, అర్జీల కమిటీలకు ఛైర్మన్ – మండలి ఉపాధ్యక్షుడు నేతి విద్యాసాగర్
3. హామీల కమిటీ చైర్మన్-విజీగౌడ్
4. మండలి చర్చనీయాంశాల కమిటీ ఛైర్మన్-సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రి

**2.** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై **2017-18** ఆర్థిక సంవత్సరానికి ఇటీవల శాసనసభలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదిక ప్రకారం రాష్ట్ర అప్పులు జీఎస్టీపీలో ఎంత శాతం ఉన్నాయి?

ఎ) 15 శాతం     బి)17 శాతం

సి) 18 శాతం     డి)19 శాతం

**సమాధానం : డి**

**వివరణ:** అభివృద్ధి వ్యయం, ఆస్తులను సృష్టించేందుకు చేస్తున్న వ్యయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉందని కాగ్ విశ్లేషించింది.

రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో నిర్దేశించిన మేరకంటే తక్కువ శాతం అప్పులు తీసుకుంటోందని పేర్కొంది. పన్నుల వసూళ్ళలో సమర్థత పెరిగిందని తెలిపింది. ఇదే సమయంలో రాష్ట్ర బడ్జెట్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

**3.** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన న్యాట్ గ్రిడ్ ఉద్దేశ్యం ఏమిటి?

ఎ)యూనివర్శిటీలలో విద్యా ప్రమాణాలు పెంచడానికి

బి)యూనివర్శిటీలకు న్యాక్ గుర్తింపు ఇవ్వడానికి

సి)ఇమిగ్రేషన్‌కు సంబంధించిన అన్ని విషయాలను ఒకేచోట పొందుపరచడం.

డి)ప్రతి జిల్లాలోను పాస్‌పోర్ట్ సేవలను కల్పించడానికి

సమాధానం : సి

వివరణ : ఉగ్రవాదుల దాడుల యత్నాలను మొగ్గలోనే తుంచేసేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ దిశగా తెరపైకి వచ్చిన నేషనల్ ఇంటిగ్రేషన్ గ్రిడ్ (న్యాట్‌గ్రిడ్) వచ్చే ఏడాది జనవరి నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

**4.** క్యాన్సర్ చికిత్సకు వాడే మందులు సమర్థంగా సదరు కణాలనే లక్ష్యం చేరుకునేందుకు ఉపకరించే 'మాలిక్యులర్ డ్రిల్లింగ్ పరికరాన్ని' కనుగొన్న భారతీయ మహిళ "డాక్టర్ నుస్రత్ జెఎం సంఘమిత్ర' ఏ రాష్ట్రానికి చెందినవారు?

ఎ) మహారాష్ట్ర బి)ఒడిసా

సి)తమిళనాడు డి)కర్ణాటక

సమాధానం: బి

వివరణ: క్యాన్సర్ చికిత్సకు వాడే మందులు సూటిగా నేరుగా సమర్థంగా సదరు కణాలనే లక్ష్యంగా చేరుకునేందుకు ఉపకరించే మాలిక్యులర్ డ్రిల్లింగ్ పరికరాన్ని కనుగొన్న భారతీయ మహిళకు ప్రశంసలు లభించాయి. ఒడిశాకు చెందిన డాక్టర్ నుస్రత్ జెఎం సంఘమిత్ర కనుగొన్న ఈ పరికరాన్ని బీజింగ్‌లో ఇటీవల జరిగిన 'షీ లవ్స్ టెక్ గ్లోబల్ స్టార్టప్ పోటీ-2019'లో ప్రదర్శించారు. క్యాన్సర్ చికిత్సలో ఈ పరికరం ఓ విప్లవమని నిపుణులు పేర్కొన్నారు.

**5.** ఈ క్రింది వాటిలో సరికాని వాటిని గుర్తించండి?

1."హౌడీ మోదీ" అనే కార్యక్రమాన్ని అమెరికాలోని హ్యూస్టన్‌లో సెప్టెంబర్ 22న నిర్వహించారు.

2. ఈ కార్యక్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ప్రధాని నరేంద్రమోదీ పాల్గొన్నారు.

3. హ్యూస్టన్ నగరాన్ని ప్రపంచ ఇంధన రాజధాని అని కూడా అంటారు.

ఎ)1 మాత్రమే సరైనదికాదు

బి)2 మాత్రమే సరైనది కాదు

సి)2 మరియు 3

డి)1,2 మరియు 3

సమాధానం : ఎ

వివరణ: ఈ కార్యక్రమం సెప్టెంబర్ **21**న జరిగింది. **50** వేల మంది పైగా జనం హాజరయ్యారు. టెక్సాస్ ఇండియా ఫోరం అనే స్వచ్ఛంధ సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉమ్మడి స్వప్నాలు దేదీప్యమాన భవిత అనే ట్యాగ్‌లైన్‌తో దీన్ని ఏర్పాటు చేశారు. "హౌడీ మోదీ" అనేది "హౌడుయుడు మోదీ" అనే పలకరింపునకు సంక్షిప్త రూపం.

**6.** ఇటీవల జాతీయ స్థాయిలో ఏ రాష్ట్రానికి చెందిన ఎమ్ఎల్.ఏ ఉత్తమ ఎమ్ఎల్ఏగా ఎంపికయ్యారు?

ఎ)ఆంధ్రప్రదేశ్ బి)త్రిపుర

సి)తెలంగాణ డి)మహారాష్ట్ర

సమాధానం : సి

వివరణ: వరంగల్ జిల్లా రూరల్ జిల్లా పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి జాతీయ స్థాయిలో ఉత్తమ ఎమ్ఎల్ఏగా ఎంపికయ్యారు. ఢిల్లీకి చెందిన చాణక్య ట్రస్టు రాష్ట్రంలోని **119** మంది ఎమ్మెల్యేల్లో ధర్మారెడ్డిని ఎంపిక చేసింది. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గుర్తించి ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు.

**7.** ఈక్రింది ఏ కాలాన్ని ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఉష్ణమయ ఐదేళ్ళుగా రికార్డుల్లోకి ఎక్కబోతుందని ఐక్యరాజ్యసమితి నివేదిక ఇటీవల పేర్కొంది?

ఎ)2016-20 బి) 2015-19

సి)2017-21 డి) 2018-22

సమాధానం: బి

వివరణ: ప్రపంచ వ్యాప్తంగా **2015-19** మధ్యకాలం అత్యంత ఉష్ణమయ ఐదేళ్ళుగా రికార్డుల్లోకి ఎక్కబోతున్నామని ఐరాస నివేదిక పేర్కొంది. అగ్రశ్రేణి వాతావరణ సంస్థలను ఉటంకిస్తూ దీన్ని రూపొందించింది. పారిశ్రామికీయంగా ముందునాటి **(1850-1900)** తో పోలిస్తే గడిచిన **5** ఏళ్ళ కాలంలో ఉష్ణోగ్రతలు **1.1** డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా ఉన్నట్లు తెలిపింది. **2011-15** కాలంతో పోలిస్తే **0.2** డిగ్రీల సెల్సియస్ మేర ఇవి ఎక్కువని వివరించింది.

**8.** ఆదాయపు పన్ను చెల్లింపుదార్ల కోసం ప్రవేశ పెడుతున్న ఇ-అసెస్‌మెంట్ పథకం జాతీయ కేంద్రాన్ని ఎక్కడ నెలకొల్పనున్నారు?

ఎ)బెంగళూర్ బి)చెన్నై

సి)ఢిల్లీ డి)హైదరాబాద్

సమాధానం : సి

వివరణ: ఆదాయపు పన్ను చెల్లింపుదారుల కోసం ప్రవేశ పెడుతున్న ఇ-అసెస్‌మెంట్ పథకం జాతీయ కేంద్రాన్ని ఢిల్లీలో

**నెలకొల్పుతున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి వెల్లడించింది. ఫేస్‌లెస్ లేదా నేమ్‌లెస్ అసెస్‌మెంట్‌గా వ్యవహరించే ఈ పథకంలో సిబ్బంది ప్రమేయం ఉండదు. దానికింద పన్ను మదింపు విషయంలో సమస్యలు గుర్తిస్తే, పన్ను చెల్లింపుదార్లకు ఈ కేంద్రం నుంచి నోటీసులు అందుతాయి. 15 రోజుల్లోగా వారి నుంచి స్పందన అందుకున్నాక, ఆటోమేటిక్ వ్యవస్థ ద్వారా ఆ కేసును అసెసింగ్ అధికారికి అప్పగిస్తారు. ఈ కొత్త విధానం అక్టోబర్ 8న ప్రారంభమవుతుంది.**

**ఆదాయపు పన్ను విభాగం ప్రిన్సిపల్ చీఫ్ కమీషన్‌కు అధిపతిగా ఉండే ఈ కేంద్రంలో 16 మంది అధికారులుంటారు. 1984 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి అయిన కేఎం ప్రసాద్ చీఫ్‌గా, 1993 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి ఆశిష్ అబ్రోర్ కమీషనర్‌గా ఉంటారు.**

**9. 2019 ఫిడే ప్రపంచ గ్రాండ్ ప్రి మహిళల విజేత ఎవరు?**

ఎ)విజయలక్ష్మీ సుబ్బారావు

బి)కోనేర్ హంపి

సి)స్వామినాథన్ సౌమ్య

డి)ద్రోణపల్లి హారిక

**సమాధానం: బి**

**వివరణ: ఇటీవల జరిగిన ఫిడే ప్రపంచ గ్రాండ్ ప్రిలో ఈ గ్రాండ్ మాస్టర్ విజేతగా నిలిచింది. చివరి రౌండ్లో ప్రపంచ ఛాంపియన్ వెంజున్ జు (చైనా)తో తలపడిన ఆమె గేమ్‌ను డ్రాగా ముగించింది.**

**10. ప్రపంచ ఛాంపియన్ షిప్ -2019 గురించి ఈ క్రింది వాటిలో సరియైనవాటిని గుర్తించండి?**

1)ఈ టోర్నిలో భారత బృందం 5 పతకాలు (1రజతం,4 కాంస్యాలు) సాధించింది.

2)ఈ టోర్నిలో దీపక్ పునియా రజత పతకం సాధించాడు.

ఎ) 1 మాత్రమే

బి) 2 మాత్రమే

సి) 1 మరియు 2

డి)ఎ సరైనది మరియు బి సరైనదికాదు

**సమాధానం :సి**

**వివరణ: ఈ టోర్నీలో భారత బృందం 5 పతకాలతో (1 రజతం, 4 కాంస్యాలు) ముగించింది. ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన రాహుల్‌తోపాటు బజరంగ్ పునియా, వినేశ్ ఫోగాట్, రవి దహియా కాంస్యాలు గెలవగా దీపక్ పునియా రజతం సాధించాడు.**